


APTEL/2015/65279

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు
తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24




సంపుటి :9 సంచిక : 199 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 24-12-2022 శనివారం పేజీలు :4 వెల : రూ.3/-




# ఇదే నా రాష్ట్రం.. ప్రజా సంక్షేమమే నా విధానం: సీఎం జగన్

**వైయస్ఆర్ జిల్లా :** నువ్వు మా బిడ్డ. రాష్ట్రం వైపు నువ్వు చూడు. మిగిలిన విషయాలు మేం చూసుకుంటాం అని దీవించి పంపితే.. ఇవాళ మీ బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో మంచి పనులు చేస్తూ.. దేవుడి ఆశీస్సులతో ఇవాళ ఈ నియోజకవర్గంలోనూ మంచి చేసే అవకాశం ఇచ్చినందుకు పేరుపేరునా అందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.. అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగాహొకమలాపురం నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలోహొఆయన ప్రసంగించారు. దేవుడి ఆశీస్సులతో అందరికీ మంచి చేస్తున్నాం. ఇక్కడ నియోజకవర్గంలో ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉంది. కృష్ణా నది కడపకు వచ్చిందంటే కారణం మహానేత వైఎస్ఆర్. మహానేత వైఎస్ఆర్ కృషితోనే గండికోట ప్రాజెక్టును పూర్తైంది. జిల్లాలో ప్రాజెక్టుల కోసం తన తండ్రి, దివంగత మహానేత వైఎస్ఆర్ చేసిన కృషి కళ్లారా ఇప్పుడు చూస్తున్నామని సీఎం వైఎస్ జగన్ అన్నారు. అలాగే.. గత ప్రభుత్వం ఇక్కడ ప్రాజెక్టులను పట్టించుకోలేదని, చిత్రావతి, గండికోటలలో నీటి నిల్వల సాధ్యం మీ బిడ్డ వైఎస్ జగన్ సీఎం కావడం వల్లే సాధ్యమైందని ఉద్ఘాటించారాయన. రూ.6,914 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. 550 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్, కొప్పర్తిలో ఇండస్ట్రియల్ పార్క్ పూరైతే 2 లక్షల ఉద్యోగాలు వస్తాయని అన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్ట్ నుంచి రైల్వే లైన్ కోసం రూ.68 కోట్లు వెచ్చిస్తున్నట్లు ప్రకటించారాయన. రూ.550 కోట్లతో బ్రహ్మంసాగర్ లైనింగ్ పనులు చేపట్టిన విషయాన్ని ప్రస్తావించారు. నియోజకవర్గంలో బైపాస్‌తో పాటు రోడ్డు పనులకు సంబంధించిన నిధుల కేటాయింపులను, ఇంకా పలు అభివృద్ధి పనులు వివరాలను.. తద్వారా కలిగే ప్రయోజనాలకు ఆయన స్వయంగా తెలిపారు. ఇవాళ రూ.905 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

**కడప స్టీల్ ఫ్యాక్టరీకి శ్రీకారం చుడతాం**

సంక్రాంతి సందర్భంగా.. జనవరి చివరి వారంలో జిల్లాలో మరో మంచి కార్యక్రమం జరగబోతోందని సీఎం జగన్ ప్రకటించారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన అడుగులు జనవరి నెలాఖరులో ముందకు పడతాయని ప్రకటించారు. విభజన చట్టంలో పేర్కొన్న ప్రాజెక్టును గత పాలకులు పట్టించుకోలేదని, ఆ కలను సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేసిందని ఆయన వివరించారు. జిందాల్ సౌజన్యంతో ఈ ప్రాజెక్టుకు భూమి పూజ శ్రీకారం చుడతామని తెలిపారు.

**గతాన్ని గుర్తు చేసుకోండి**

మహిళా పక్షపాత ప్రభుత్వం తమదని, నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నామని గుర్తు చేశారు. లంచాలకు, వివక్షకు, అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఒక్క నియోజకవర్గంలో 66వేలకు పైగా కుటుంబాలకు నేరుగా సంక్షేమం అందిందని తెలియజేశారు.



పరిపాలనలో మీ బిడ్డ తీసుకొచ్చిన మార్పును గుర్తించాలని,

గతంలో పాలన ఎలా ఉండేదో ఒక్కసారి ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రూ.1,000 మాత్రమే వచ్చింది. ఆ పెన్షన్ కోసం వెళ్తే ఏ పార్టీకి చెందిన వాళ్లని అడిగేవాళ్లు.. లంచాలు అడిగేవాళ్లని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు అర్హత ఉంటే చాలూ.. నేరుగా అందుతోందని అన్నారు.

**ఇక్కడే నా రాజకీయం**

ఈ రాష్ట్రం కాకపోతే మరో రాష్ట్రమని, ఈ పార్టీ కాకపోతే మరోపార్టీ అని చంద్రబాబులా, చంద్రబాబు దత్తపుత్రుడు మాదిరిగా

ఈ భార్యకాకపోతే మరో భార్య అని తాను అననని, ఇదే నా రాష్ట్రం, ఇక్కడే నా నివాసం, ఇక్కడే నా మమకారం, ఇక్కడి ఐదు కోట్ల ప్రజలే నా కుటుంబం, ఇక్కడే నా రాజకీయం, ఇక్కడి ప్రజల ఇంటింటి సంతోషమే నా విధానమనిహొగట్టిగా నినదించారు సీఎం జగన్.

నాయకుడంటే.. విశ్వసనీయత ఉండాలి. మాట మీద నిలబడాలి. అతన్ని చూసి ప్రతీ కార్యకర్త కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి. మీ బిడ్డను ఇప్పుడు గర్వంగా చెప్తున్నా.. పవిత్రంగా భావించే మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను నెరవేర్చింది ఈ ప్రభుత్వం. ఇవాళ ప్రతీ కార్యకర్త ప్రతీ గడప గడపకు వెళ్లి "అన్న ముఖ్యమంత్రి అయ్యాడు. హామీలు నెరవేరాయి" గర్వంగా కాలర్ ఎగరేసి చెప్పగలుగుతున్నారు. కానీ కొందరు ఉంటారు. ఎన్నికలప్పుడు వస్తారు. మాయ మాటలు చెప్తారు. మేనిఫెస్టోను చెత? బుట్టలో పడేస్తారు. అలాంటి వాళ్లకు.. మాట మీద నిలబడే మీ బిడ్డ వైఎస్ జగన్‌కు యుద్ధం జరుగుతోంది. రాబోయే ఎన్నికల్లో మీ బిడ్డ నమ్ముకునేది దేవుడ్ని, మిమ్మల్ని. మంచి చేశాం అని సగర్వంగా చెప్పగలుగుతున్నా. ఎన్నికలు వస్తాయి.. పోతాయి. కానీ, మంచి చేస్తే.. చనిపోయినా అవతలి వాళ్ల గుండెలో బతుకుతాడు. అది ఒక వరం. దాని కోసం మాత్రమే మీ బిడ్డ వైఎస్ జగన్ పాకులాడుతాని స్పష్టం చేశారాయన.




## పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు రెండేళ్ల వయస్సు సడలిస్తూ ఏపీ ప్రభుత్వం




**అమరావతి :** పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు రెండేళ్ల వయస్సు సడలిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వయో పరిమితి సడలింపునకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంగీకరించారు. కానిస్టేబుల్ అభ్యర్థుల వినతి మేరకు సీఎం సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఈ ఉద్యోగాల కోసం పోటీ పడేందుకు అవకాశం లభిస్తోంది. వయో పరిమితిని పెంచి తమకు కూడా అర్హత కల్పించాలంటూ కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులపై సీఎం అధికారులతో సమావేశమయ్యారు. వారికి అవకాశం కల్పించేలా రెండేళ్లపాటు వయోపరిమితి పెంచుతూ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 6,511 పోలీసు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టింది. వాటిలో 411 ఎస్ఐ పోస్టులు, 6,100 కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. ఈ మేరకు ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఎస్ఐ పోస్టుల్లో 315 సివిల్ (పురుషులు, మహిళల కేటగిరీలు), 96 ఏపీఎస్పీ (పురుషులు) పోస్టులు ఉన్నాయి. 6,100 కానిస్టేబుల్ పోస్టుల్లో 3,580 సివిల్, 2,520 ఏపీఎస్పీ పోస్టులు ఉన్నాయి. ఎస్ఐ పోస్టుకు రెండు విభాగాల్లో (సివిల్, ఏపీఎస్పీ) దరఖాస్తు చేసేవారికి ఒక దరఖాస్తు సరిపోతుంది.

## బంగాళాఖాతంలో వాయుగుండం.. పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం

**అమరావతి :** నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఫలితంగా శుక్ర, శనివారాల్లో దక్షిణ కోస్తా, రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గురువారం తెలిపింది. మిగిలిన చోట్ల వాతావరణం పొడిగా ఉండనుంది. ప్రస్తుతం ఆంధ్ర, యానాం దిగువ ట్రోపో ఆవరణలో ఈశాన్య



గాలులు వీస్తున్నాయని పేర్కొంది.

శ్రీలంకలోని ట్రింకోమలికి తూర్పు ఈశాన్యానికి 420 కి.మీ, తమిళనాడులోని నాగపట్టణం దక్షిణ ఆగ్నేయానికి 600 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 690 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతమైంది. ఇది 24 గంటల్లో ఉత్తర వాయవ్య దిశగా కదిలి, ఆ తర్వాతి 48 గంటల్లో పశ్చిమ నైరుతి దిశగా శ్రీలంక మీదుగా కొమోరిన్ ప్రాంతం వైపు వెళ్లే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

## ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణ కన్నుమూత

**హైదరాబాద్ :** ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ(87) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో ఈ వేకువజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. రేపు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో సత్యనారాయణ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కైకాల మృతితో చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కైకాల కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు.

కృష్ణాజిల్లా కౌతవరం గ్రామంలో 1935న సత్యనారాయణ జన్మించారు.



గుడివాడ కాలేజీలో ఆయన గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. నటనపై ఉన్న ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ఆయన ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సత్యనారాయణలోని టాలెంట్‌ను ప్రముఖ నిర్మాత డీఎల్ నారాయణ గుర్తించి 'సిపాయి కూతురు'లో అవకాశం ఇచ్చారు. పౌరాణికం, జానపదం, కమర్షియల్.. ఇలా ఎన్నో చిత్రాల్లో హీరో, విలన్‌గా ఆయన కనిపించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబుతో పాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తదితరుల చిత్రాల్లోనూ కీలక పాత్రల్లో సత్యనారాయణ నటించారు. యమధర్మరాజు, దుర్యోధనుడు, ఘటోత్కచుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, భరతుడు, రావణాసురుడి పాత్రల్లో ఆయన మెప్పించారు. 'కృష్ణార్జున యుద్ధం', 'లవకుశ', 'నర్తనశాల', 'పాండవ వనవాసం', 'శ్రీ కృష్ణ పాండవీయం', 'శ్రీకృష్ణావతారం', 'వరకట్నం', 'పాపం పసివాడు', 'మానవుడు దానవుడు', 'యమగోల', 'సోగ్గాడు', 'సీతా స్వయంవరం', 'అడివి రాముడు', 'దానవీరశూర కర్ణ', 'కురుక్షేత్రం', 'డ్రైవర్ రాముడు', 'అగ్నిపర్వతం', 'విజేత', 'కొండవీటి దొంగ', 'కొదమసింహం', 'యమలీల', 'అరుంధతి' చిత్రాల్లో ఆయన నటించారు. 'మహర్షి' తర్వాత ఆయన స్క్రీన్‌పై కనిపించలేదు. రాజకీయాల్లోనూ ఆయన తనదైన ముద్ర వేశారు. లోక్‌సభ ఎంపీగానూ సేవలు అందించారు.

## మనిషికి శ్వాస ఎంత ముఖ్యమో భాష కూడా అంతే: వెంకయ్యనాయుడు

**విజయవాడ :** భాషా పరిరక్షణ ప్రజా ఉద్యమంగా మారాలని తెలుగు భాషాభిమానులు ఆకాంక్షించారు. మనిషికి శ్వాస ఎంత ముఖ్యమో భాష కూడా అంతేనని పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అభిలషించారు. తల్లిదండ్రులు తమ ఇంటి నుంచే అమ్మభాషను కాపాడేందుకు నడుంబిగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని, పరిపాలన భాష మాతృభాషలోనే సాగాలని, న్యాయవ్యవస్థలో వాదనల నుంచి తీర్పుల వరకు అన్నీ తెలుగులోనే జరగాలని.. ఉన్నత సాంకేతిక విద్యను మాతృభాషలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వభాషను రక్షించుకుందాం.. స్వాభిమానం పెంచుకుందాం నినాదంతో విజయవాడ సిద్ధార్థహొఅకాడమీలో ప్రపంచ తెలుగు రచయితల ఐదో మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలను వెంకయ్యనాయుడు, కృష్ణా రచయితల సంఘం, ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక, సిలికానాంధ్ర, సిద్దార్థ అకాడమీ ప్రతినిధులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రాజరాజనరేంద్ర సభా ప్రాంగణంలో ఆదికవి నన్నయ్య వేదికపై మహాసభలు నిర్వహిస్తున్నారు. పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ పేరిట మరో రెండు వేదికలను కూడా అనుబంధ కార్యక్రమాల కోసం ఏర్పాటు చేశారు. సిలికానాంధ్ర ఆధ్వర్యంలో కోటి మాటల కోట, రాజరాజనరేంద్ర పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. రచనల ద్వారానే భాషా సంస్కృతులు ముందు తరాలకు చేరుతాయని అన్నారు. దేశ వైభవాన్ని.. ఆ దేశంలో పుట్టిన సాహిత్యం ప్రతిబింబిస్తుందన్నారు. తెలుగు భాష ఎంతో ప్రాచీనమైందని, పుష్కలమైన సాహిత్య, భాషా సంపద కలిగిన తెలుగులో 11వ శతాబ్దం నుంచే కావ్యరచన ప్రారంభమై, శాఖోపశాఖలుగా విస్తరించిందని వివరించారు. తెలుగు భాష వైభవాన్ని అవధానం, శతక సాహిత్యం వంటివి మరింత పెంపొందింపజేశాయని తెలిపారు. మన సామెతలు ఎన్నో జీవిత సత్యాలు నేర్పుతాయని.. వేమన, సుమతి శతకాలు నాణ్యమైన జీవితాన్ని ఎలా జీవించాలో తెలియజేస్తాయన్నారు. అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య లాంటి మహనీయుల కీర్తనలు ఆధ్యాత్మికతలోని అసలు అర్థాన్ని వివరిస్తాయన్నారు. ఇంత ఘనమైన సాహితీ సంపద ఉన్న తెలుగు భాషను పరిరక్షించి ముందు తరాలకు అందజేసినప్పుడే మన సంస్కృతి, సంప్రదాయాలు మనుగడ సాగిస్తాయన్నారు.

**ఐదు అంశాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి..**

మాతృభాషను కాపాడుకునేందుకు ఐదు అంశాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని అన్నారు. వీటిలో మొదటిది ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండేలా చూడటం. రెండోది పరిపాలనా భాషగా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడం. మూడోది న్యాయస్థానాల కార్యకలాపాలు సైతం మాతృభాషలోనే సాగించటం. తీర్పులు కూడా అందులోనే వచ్చేలా చొరవ తీసుకోవటం. నాలుగోది ఉన్నత, సాంకేతిక విద్య స్వదేశీభాషల వినియోగం క్రమంగా పెంచడం, ఐదోది .. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, కుటుంబ సభ్యులతో మాతృభాషలోనే మాట్లాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇలా మాతృభాష పరిరక్షణ ప్రజా ఉద్యమం కావాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. సమాజంలో పేరుకుపోయిన జాడ్యాలకు వ్యతిరేకంగా రచయితల కలం కదం తొక్కాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్, పద్మశ్రీ పురస్కార గ్రహీత కొలకలూరి ఇనాక్, ఫ్రాన్స్ తెలుగు ఆచార్యులు డేనియల్ నెగర్స్, తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షులు తోటకూర ప్రసాద్, సిలికానాంధ్ర వ్యవస్థాపకులు కూచిభొట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభల్లో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవిదేశాల నుంచి సుప్రసిద్ధ తెలుగు రచయితలు పాల్గొన్నారు.

# చదువుకు పరదాలా?

కరోనా భయంతో ప్రపంచం క్వారంటైన్ అవుతున్న రోజుల్లో, అఫ్గానిస్తాన్ మహిళలు అంతకన్నా భయానకమైన వేరొక కారణంతో ఏకాంతవాస శిక్ష అనుభవిస్తున్నారు. వారు అన్ని హక్కులూ కోల్పోయి జీవితాన్నీ, భవిష్యత్తునూ తాలిబన్ ముష్కర పాలకుల దయాదాక్షిణ్యాలకే వదిలేసు కోవాల్సి వచ్చింది. గత నెలలో పార్కులు, జిమ్‌లు, ఈతకొలనుల తర్వాత ఇప్పుడు అఫ్గాన్ విశ్వవిద్యాలయాల్లో మహిళల ప్రవేశాన్ని తాలిబన్ ఏలికలు నిరవధికంగా నిషేధించారు.

అలా విద్యార్థినుల్ని చదువుకు దూరం చేస్తూ మంగళవారం హుకుం జారీ చేశారు. అదేమంటే 'జాతీయ ప్రయోజనం, మహిళల గౌరవం' కోసం ఈ పని చేశామంటున్నారు. జనాభాలో సగాన్ని పిడికిట బంధించి, విద్యావంతులు కాకుండా చేస్తే ఏ జాతీయ ప్రయోజనం సిద్ధిస్తుందో దేవుడికి తెలియాలి. తాలిబన్ల ధోరణి తెలుసు గనక ఈ దుర్నిర్ణయం ఆశ్చర్యమేమీ కాకున్నా, అంతర్జాతీయ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆడిన మాట తప్పిన అనాగరిక పాలనను కళ్ళకు కట్టింది.

అఫ్గాన్‌లో మానవ హక్కులను పరిరక్షించాలంటూ ఐరాస ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చిన మర్నాడే తాలిబన్ల తాజా నిర్ణయం వెలువడింది. తాలిబన్ల నిర్ణయంపై స్థానిక ఉద్యమకారుల మొదలు అమెరికా నేతల దాకా అంతా నిరసన గళం విప్పారు. 2021 ఆగస్టులో అమెరికా సారథ్యం లోని పాశ్చాత్య సేనల అర్ధంతర ఉపసంహరణతో అధికారం హస్తగతం చేసుకున్న తాలిబన్ మూకల అకృత్యాలకు ఇదే మొదలు కాదు. తాలిబన్లు గద్దెనెక్కిన నాటి నుంచి అత్యధికంగా అణచివేతకు గురైంది మహిళలే.

స్త్రీలను ప్రభుత్వ, ప్రజావిధాన పాత్రల నుంచి పక్కకు తప్పించి ఇంట్లో పరదాల చాటుకు పరిమితం చేశారు. ఈ మార్చిలోనే ఆడపిల్లల చదువుపై నిషేధాల కథ మొదలైంది. ఆరో తరగతి దాటాక ఆడపిల్లలకు బడి చదువు తోసిపుచ్చారు. ఉన్నత విద్యకు ఇప్పుడు తెర దించేశారు. ఒక్కముక్కలో ఈడొచ్చిన పిల్లలెవరూ వీధుల్లోకి ఒంటరిగా రావడానికి వీల్లేదు. చదువు, ఉద్యోగాలే కాదు, చివరికి పక్కనున్న పార్కుకు వెళ్ళే స్వతంత్రం కూడా స్త్రీలకు లేకుండా చేయడం అమానుషం.హౌఈ ఛాందసత్వమే అస్థిరతకూ, దారిద్ర్యానికీ, అదుపు లేని జనాభా పెరుగుదలకూ దారి తీస్తుంది.

1990లలోని నిరుటి తాలిబన్ పాలన తర్వాత 2001 నుంచి దాదాపు ఇరవై ఏళ్ళ కాలంలో అఫ్గాన్ కాస్త ఊపిరి పీల్చుకుంది. స్త్రీ విద్య సహా పలు అంశాల్లో సామాజికంగా ఎంతోకొంత పురోగతీ సాధించింది. వాటన్నిటినీ ఇప్పుడు తుంగలో తొక్కుతోంది తాజా తాలిబన్ మధ్యంతర సర్కార్. అందరినీ కలుపుకొనిపోతామంటూ దోహా చర్చల్లో గొప్పగా చెప్పిన ఈ తాలిబన్ 2.0 సర్కార్ ఆచరణలో ఆది నుంచి అందుకు విరుద్ధంగానే వ్యవహరిస్తోంది. ఏడాది దాటినా, ఇప్పటికీ వారికి చట్టబద్ధమైన పాలకులుగా అంతర్జాతీయంగా అధికారిక గుర్తింపు రాలేదు.

స్త్రీల పట్ల తిరోగమన విధానాలే అందుకు ప్రధాన కారణం. తాలిబన్లు అనుసరిస్తున్నామని చెబుతున్న ఇస్లామిక్ షరియా చట్టం సైతం ఈ విధానాలను సమర్థించదు. ఆ మాటకొస్తే, గతంలోనూ ఇలాంటి విధానాలు, వ్యవహారాల వల్లే అఫ్గాన్‌లో అంతర్జాతీయ జోక్యం మొదలైంది.హౌతాలిబన్లకు సన్నిహితమైన పాక్ సైతం స్త్రీ విద్యానిరోధాన్ని నిరసించడం విశేషం. ఆ మాటకొస్తే, 1990లలో తాలిబన్ల ప్రభుత్వాన్ని గుర్తించిన సౌదీ అరేబియా, యూఏఈ, పాక్ సైతం ఏడాది క్రితం వచ్చిన కొత్త తాలిబన్ సర్కార్‌ను ఇంకా గుర్తించనే లేదు.

మరోపక్క మత ఛాందసవాద ఇస్లామిస్ట్ సర్కార్ పుణ్యమా అని కాబూల్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఏడాదిగా అంతర్జాతీయ వాణిజ్యం, సహాయం దాదాపు ఆగిపోయాయి. ఏటా 400 కోట్ల అమెరికన్ డాలర్ల మేర విదేశీ సాయం అందుకొనే దేశానికి ఇది పెద్దదెబ్బ. అయినా సరే ఉక్రెయిన్‌పై రష్యా దాడితో తలమునకలైన పాశ్చాత్య ప్రపంచం సహా వర్తమాన అంతర్జాతీయ అనిశ్చితిని వాటంగా చేసుకొని, తాలిబన్లు యథేచ్ఛగా వర్తిస్తున్నారు. కొద్దివారాల క్రితమే బహిరంగ కొరడా దెబ్బలు, ఉరి విధానాల్ని పునరుద్ధ రించారు. ఆంక్షల నుంచి బయటపడేందుకూ, అంతర్జాతీయ చట్టబద్ధతకూ ఇవేవీ కాబూల్‌కు తోడ్పడవు. అయినా మొండిగా ముందుకుపోతుండడం విడ్డూరం. స్త్రీ విద్యను ప్రోత్సహిస్తే స్థానికం గానూ, అంతర్జాతీయంగానూ సంబంధాలు మెరుగవుతాయని గ్రహించకపోవడం విచిత్రం.

తాలిబన్ల తొలి ఏలుబడిలోనూ దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, ఆనాటి అఫ్గాన్ మహిళలు ధైర్యం చేసి, ప్రాణాలను పణంగా పెట్టి, రహస్యంగా చదువులు చెప్పడం వల్లే నేటి తరం మహిళ తయారైంది. ఇప్పుడిక ఈ తరం తమ గౌరవం కోసం, న్యాయబద్ధమైన హక్కుల కోసం పోరాడాల్సిన సమయం వచ్చింది. అయితే, వారి ఆశలు, ఆకాంక్షలను గుర్తించి, గౌరవించి, అండగా నిలవాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజానిది! వివిధ వేదికలపై ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా స్పందించాలి. అంతర్జాతీయంగా ఒత్తిడి పెంచాలి. అఫ్గాన్‌తో సంబంధాలపై ఆంక్షల అస్త్రం సహా సామదాన దండోపాయాలను ప్రయోగించాలి. ఐరాస భద్రతామండలి లాంటివి చేయగలిగిందేంటో చూడాలి. దోహా చర్చల సాక్షిగా చేసిన బాసలు తప్పి, లింగ దుర్విచక్షణతో అమానవీయంగా వ్యవహరిస్తున్న తాలిబన్ సర్కారుకు ముకుతాడు వేయాలి.

ఆచరణాత్మక ప్రయోజనాల రీత్యా కాబూల్‌కు స్నేహహస్తం చాస్తున్న భారత్ సైతం ఆటవిక పాలకుల్ని తగు దూరంలో పెడితే మంచిది. చరిత్రను పునర్లిఖిస్తున్న మహిళల్ని ప్రజాజీవితానికి దూరంగా వంటింటి కుందేళ్ళుగా మారుస్తామంటే ఆధునిక సమాజానికి అంగీకారయోగ్యం కాదని తాలిబన్లకు తెలివిడి కలిగించడం ముఖ్యం.

# టిడ్కో గృహ సముదాయాలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి - కలెక్టర్



**(వి న్యూస్ మచిలీపట్నం):** జిల్లాలో టిడ్కో గృహ సముదాయాలలో మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం గావించాలని, డైలీ రిపోర్టులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో టిడ్కో గృహ నిర్మాణాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో జిల్లా కలెక్టర్ జేసీ డా. అపరాజిత సింగ్ తో కలిసి సమీక్షించారు. గుడివాడ మండలం మల్లాయిపాలెంలో టిడ్కో గృహ సముదాయంలో ఇళ్లు కేటాయించిన లబ్దిదారులలో 7,328 మందికి రూ.262.51 కోట్లు బ్యాంకు రుణాలు అవసరం కాగా, ఇప్పటి వరకు 5,077 మందికి (70 శాతం) రూ.142.77 కోట్లు బ్యాంకు రుణాలు మంజూరు కాగా, మిగతా 1637 మందికి రుణాల మంజూరు వేగవంతం గావించాలన్నారు. బ్యాంకు రుణాల మంజూరు ప్రగతి రోజువారీ నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మౌలిక వసతుల అభివృద్ధి కి సంబంధించి ఓవరాల్గా రూ.47.26 కోట్లతో చేపట్టిన బీటీ అప్రోచ్ రోడ్ల పనులు, సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, వాటర్ సప్లయ్ మెయిన్స్, ఈఎల్ఎస్ఆర్, పంప్రూమ్, ఎస్టీపీ తదితర మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతం గావించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో రూ.1.11 కోట్లతో బీటీ అప్రోచ్ రోడ్లు నిర్మాణ పనులు 78 శాతం పూర్తయ్యాయన్నారు. ఈ సమావేశంలో గుడివాడ ఆర్డీఓ పద్మావతి, టిడ్కో పీడీ చిన్నోడు, గుడివాడ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్,ఎల్డీఎం సాయిరామ్, మెప్మా పీడీ విశాలక్షి, జిల్లా విద్యుత్ అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి కృష్ణాజిల్లా మరింత అభివృద్ధి సాధించగలదు గ్రామదర్శిని మంచి కార్యక్రమం - రిటైర్డు ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం



**(వి న్యూస్ మచిలీపట్నం) :** 2047 నాటికి దేశంలో గల 780 జిల్లాలను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో తీసుకువెళ్లడం సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) ముఖ్య ఉద్దేశ్యమని రిటైర్డు ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం అన్నారు. గుడ్ గవర్నెన్స్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా స్థాయి వర్క్షాప్ నిర్వహించారు. రిటైర్డు ఐఏఎస్ అధికారి, పూర్వపు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా చేపట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్లో భాగంగా సుపరిపాలన అంశంలో గ్రీవెన్స్ పరిష్కారంపై దృష్టి సారించి ప్రజలకు చేరువగా సిటిజన్ ఫెస్ట్ అనే ముఖ్యాంశంతో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత పరిపాలనా సంస్కరణలు పబ్లిక్ గ్రీవెన్సెసెస్ డిపార్ట్మెంట్ ద్వారా సీపీ గ్రామ్స్ అనే పోర్టల్ను తయారు చేసి దానిని కామన్ సర్వీస్ సెంటర్లో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. రాబోయే 25 సంవత్సరాలలో అంటే 2047 నాటికి దేశంలో గల 780 జిల్లాలను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో తీసుకువెళ్లడం సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జనరంజకమైన పాలన అందించడానికి, ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడానికి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక విధానాలను జోడించడం ద్వారా ప్రజలకు న్యాయం చేసిన వారమవుతామన్నారు. 2047 నాటికి భారత్ ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు. అదేవిధంగా కృష్ణాజిల్లాలో రాబోయే 25 ఏళ్లల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించుటకు ముఖ్యమైన ఛాలెంజెస్ ప్రాథమిక రంగం, వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగంలో మరింత అభివృద్ధి సాధించడం ద్వారా జిల్లా జీడీపీ బాగా పెరుగుతుందని తద్వారా తలసరి ఆదాయం అధికమవుతుందన్నారు. ప్రాథమిక, మాధ్యమిక సేవల రంగాల్లో సవాళ్లు గుర్తించి 2047 నాటికి టూరిజం రంగాన్ని ప్రోత్సహించగలిగితే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. గ్రామదర్శిని మంచి కార్యక్రమం. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ద్వారా వీలు కలుగుతుంది. దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఆటోమేషన్ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయగలిగితే ప్రజల గరిష్ట సంతృప్త స్థాయిని చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్ల సమస్య షరతుల గల పట్టాలు నిషేధిత జాబితా నుండి తొలగింప చేయడంలో జిల్లా కలెక్టర్ పాత్ర గణనీయమైనదని అన్నారు ఈ అంశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవడం చాలా సంతోషం అన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిలో గ్రీవెన్స్ పరిష్కారం మరింత పటిష్టవంతం చేయవలసిన అవసరం ఉందని, గ్రీవెన్స్ మిషన్ మాదిరిగా పటిష్టవంతం చేయగలిగితే విజన్ చాలా సులభమవుతుందన్నారు. ఇందుకు జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాలో వ్యవసాయ, మత్స్య, పారిశ్రామిక, పర్యాటక రంగాల ప్రమోషన్ ద్వారా జిల్లా జీడీపీ పెరుగుతుందన్నారు. 2047 నాటికి కృష్ణాజిల్లాకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో పూర్వపు కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అంకితం భావంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. వారి అనుభవాలు అధికారులకు స్ఫూర్తిదాయకం కాగలవన్నారు. 2047 నాటికి కృష్ణాజిల్లా కచ్చితంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బందరుపోర్టు పనులు త్వరలో ముఖ్యమంత్రిగారిచే ప్రారంభం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే ధ్యేయంగా గ్రామదర్శిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దిశ నోడల్ అధికారి డిఎస్పి రాజీవ్ కుమార్ దిశచట్టం లోని ముఖ్యాంశాలు వివరించారు. డిఆర్డిఏ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ జిల్లాలో స్వయం సహాయ సంఘాల ప్రగతి వివరిస్తూ ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా (ఎంటర్ ప్రెన్యూర్) గా చేయడమే ధ్యేయంగా చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. ప్రతి గ్రూపుకు 20 లక్షల వరకు, ప్రతి సభ్యురాలికి ఒకటి నుండి రెండు లక్షల వరకు బ్యాంకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిటైర్డు ఐఏఎస్ అధికారి బి. లక్ష్మీకాంతంను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ, హౌసింగ్ పీడీ ఇన్చార్జి జివి. సూర్యనారాయణ, ముడా వీసీ శివ నారాయణరెడ్డి, డిఇఓ త హెరా సుల్తానా, సిపిఓ వై.శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తనరక్తంతో నేలను దున్నే రైతుల ఆత్మహత్యలులేని భారతదేశం కావాలి - ఆకాంక్ష వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిట్నీడి వెంకట రామారావు - జాతీయ రైతు దినోత్సవం

**(వి న్యూస్‌హొతణుకు):** తనరక్తంతో నేలను దున్నే రైతుల ఆత్మహత్యలు లేని భారత దేశం కావాలి అని ఆకాంక్ష వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిట్నీడి వెంకట రామారావు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా చిట్నీ డి వెంకట రామారావు మాట్లాడుతు అన్నారు. భారత దేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన భారత 5వ ప్రధాని చౌదరిచరణ్ సింగ్ జన్మ దినాన్ని ప్రతి ఏటా డిసెంబర్ 23వ తేదీని జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటాం అని అన్నారు. రైతులేనిదే మనిషికి మనుగడ లేదు అని రైతు అహర్నిశలు కష్టపడితేనె ప్రజల కంచంలోకి మెతుకు వస్తుంది అని ఆయన అన్నారు. రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం సాగిస్తున్నారు అని వాపోయారు. ఓవైపు అతివృష్టి, అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉంది అని అన్నదాతల జీవితాలకు భరోసా లేని దుస్తితి దాపురించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముకగా రైతులను అభివర్ణిస్తారు కాని వర్షాలు విత్తనాలు ఎరువులు బ్యాంకు రుణాలు ఇలా ప్రతి విషయంలోనూ ఒత్తిళ్లకు గురి కావాల్సిన పరిస్థితి ఉంది అని అన్నారు. దిగుబడిరాక నష్టాలు, అప్పుల బాధలు భరించలేక, సరైన సమయంలో రుణమాఫీ అందక దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు.

# ఆంజియోగ్రామ్ టెస్ట్ 5వేలు మాత్రమే డాక్టర్ అంజిరెడ్డి మల్టీస్పెషల్టి హాస్పిటల్





**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని వైద్యరంగంలో డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ ఉచిత సేవలు అందించడం, ప్రజలకు ఉచిత సేవలు చేపట్టడం వలన పేదల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో కార్డియాలజీ అనగా గుండెకు సంబంధించిన గుండె నొప్పి, గుండె బరువు, గుండె దడ, గుండె పెరగడం,గుండెలో రంధ్రాలు, గుండె బలహీనత, ఆయాసం, అలసటగా ఉండటం,అరికాలు అరిచేతులు చమట పట్టడం, చాతిలో మంట, కళ్ళు తిరగడం, మూర్ఛ పోవడం బిపీ, షుగర్ మొదలైన వ్యాధులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ కోట శబరి గిరీష్ వైద్య సేవలు అందిస్తున్నారు పిడుగురాళ్లలో అంజిరెడ్డి హాస్పిటల్స్ సగర్వంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినారు. సూపర్ బజార్స్ , చిన్న, మధ్యతరగతి, పెద్ద పరిశ్రమల స్టాప్ కొరకు, సర్వీస్ సెంటర్స్, పెట్రోల్ బంకులు మొదలగు వ్యాపారవేత్తలకు వారి యొక్క స్టాఫ్ కి, స్టాఫ్ యొక్క ఫ్యామిలీ మెంబర్స్ కి ఈ యొక్క ఉచిత శిబిరాన్ని సభ్యులు ఉపయోగించుకోగలరు.

# సెబ్ స్టేషన్ పరిధిలో 11 వాహనాల వేలం



**(వి న్యూస్ పిడుగురాళ్ల ):** పిడుగురాళ్ల పట్టణంలోని సెబ్ స్టేషన్ పరిధిలోనాటు సారాయి, తెలంగాణ మద్యం రవాణా చేయుచూ వివిధ కేసులలో పట్టుబడిన 11 వాహనాలను పిడుగురాళ్ల సెబ్ స్టేషన్ ఆవరణలో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, పల్నాడు జిల్లా నరసరావుపేట వారి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరిగినది. ఈ వేలంపాట ద్వారా రూ.2,72,400/- లను, జి.యస్.టీ గా 32,720/- రూ. ల ను ప్రభుత్వ ఖజానా కు చెల్లించినారని పిడుగురాళ్ల సెబ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యస్ కొండారెడ్డి తెలియపరచినారు.

# పరిసరాల్లోమురుగు లేకూండాచూడాలి



**(వి న్యూస్ తెనాలి):** మన ఇంటి పరిసరములలో మురుగు నీటి నిల్వ లేకుండా పొడిగా పరిశుభ్రంగా ఉంచుకోవావాలని తెనాలి మునిసిపల్ ఛైర్మన్ ఖలేదా నసీం అన్నారు. శుక్రవారం ఉదయం 23వవార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో పరాన్న జీవులైన దోమలతో వచ్చే వ్యాధులు నివారించాలటే పరిసరాలు పరిశుభ్రంగ ఉంచుకొని దోమలు ప్రబలకూండా డి డి టి ఫినాయిల్ ఇల్లు పరిసరాలను శుభ్రంగ ఉంచు కోవాలని మురుగు కాల్వలో నీరు సాఫీగా పారే విథంగ గమనిస్తు ఉండాలన్నారు. దోమలతో మలేరియా బోదకాలు డెంగ్యూ లాంటి ప్రమాదకమైన వ్యాథులరానీయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు టి.శిరీష మునిసిపల్ ఆరోగ్య అధికారి నిర్మల శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నందిగామలో నూతన ట్రాఫిక్ పోలీస్టేషన్‌ను పారంభించిన పోలీస్ కమీషనర్ కాంతిరాణాటాటా



**(వి న్యూస్ నందిగామ ):** నందిగామ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, డీసీపీ మేరీ ప్రశాంతి, ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నందిగామ పట్టణంలో పెరుగుతున్న జనాభా రీత్యా ట్రాఫిక్ విపరీతంగా పెరగడంతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కావాలని రాష్ట్ర డిజిపిని కోరడంతో వెంటనే మంజూరు చేయడం జరిగిందని, ఈ కార్యాలయంలో 10మంది సిబ్బంది ఒక ఎస్సైతో పాటు సీఐని నియమించడం జరిగిందని, ట్రాఫిక్ కి సంబంధించిన కిట్స్ ఇవ్వడం జరిగిందని హైవేపై, పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వీరు చూస్తారని సిపి కాంతి రాణా టాటా తెలిపారు. అదేవిధంగాఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ని ఏర్పాటు చేయాలనుకున్నా ప్రభుత్వాలు మాత్రం మాటలకే పరిమితం అయ్యాయని, నందిగామ జనాభా, ట్రాఫిక్ విపరీతంగా పెరగటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కావాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తెలియపరచడంతో వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయటం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి నాగేశ్వర రెడ్డి, సిఐ సతీష్, రూరల్ సిఐ నాగేంద్ర కుమార్, పట్టణ ,హౌమండలాల ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 8వ విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ - కిలారి రోశయ్య

**(వి న్యూస్ పొన్నూరు):** పొన్నూరు పట్టణంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8వ విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య.విద్య అందరికీ సమానమే పేద పిల్లలందరూ డిజిటల్ విద్య ద్వారా పురోగతికి ఒక దిక్సూచి మార్గం ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకునే విధంగా అధునాతనమైన డిజిటల్ ట్యాబ్ లు వారి యొక్క మేధో శక్తికి ఎంతగానో దోహదపడుతుందని, ఈ పోటీ ప్రపంచంలో డిజిటల్ విద్యా విధానం ఎంతో ప్రాముఖ్యతను చాటుతుందని తెలియజేసిన ఎమ్మెల్యే కిలారి. డిజిటల్ విద్యావిధానాన్ని మన ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రారంభించి ప్రతి ఒక్కరికి నాణ్యతమైన విద్యా విధానాన్ని అందజేయడమే మన జగనన్న లక్ష్యమని మాట్లాడిన కిలారి.స్కూలు విద్యార్థినుల చేత ఆంగ్ల మాధ్యమం ద్వారా మాట్లాడించి, డిజిటల్ ట్యాబ్ ల ద్వారా కలిగే ప్రయోజనాలు గూర్చి విపులీకరించి తెలియజేసిన ఎమ్మెల్యే కిలారి. ఈ కార్యక్రమంలో ఎం పి పి భవనం పద్మ లీల, ఎం ఈ ఓ శోభా చంద్, జిల్లా వ్యవసాయ శాఖ మండలి సలహా మండలి సభ్యులు బొద్దులూరి, రంగారావు, తదితర నాయకులు, ప్రధానోపాధ్యాయులు, తదితర స్కూల్ సిబ్బంది, స్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అన్నిదానాలలోకి నేత్రదానం మిన్న

**(వి న్యూస్,మచిలీపట్నం):** 305 వ నేత్రదానం స్థానిక గొడుగుపేట వాస్తవ్యురాలు తుమ్మలపల్లి ధన రాజ్య లక్ష్మి 80 సం ఆకస్మాత్తుగా మృతిచెందారు కుమారుడు శ్రీనివాస్ తన తల్లి మరణవార్తను వైస్ మెన్ ఇంటర్నేషనల్ రీజినల్ డైరెక్టర్ డా ఉడత్తు శ్రీనివాస రావు కి తెలిపి నేత్రములు స్వీకరించవలసిందిగా కోరారు డా ఉడత్తు నేత్రములు సేకరించి హైదరాబాద్ లోని వాసన్ ఐ కేర్ ఐ బ్యాంక్ కి తరలించారు. నేత్ర సేకరణలో ఫణి సహాయమందించారు. డా ఉడత్తు మాట్లాడుతూ ఇది 305 వ నేత్రదానమని కార్నియాలు అమర్చుట ద్వారా 610 మంది అంధులకు చూపు ప్రసాదించడం జరిగిందన్నారు నేత్రదానం చేయగోరువారు సెల్ నెం 9290130236 సంప్రదించాలన్నారు. నేత్రదాత అమర్ రహే అను ఫ్లెక్సీ కుటుంబసభ్యులకు అందచేశారు. పలువురు ప్రముఖులు కుటుంబసభ్యులను పరామర్శించి అభినందనలు తెలిపారు.



# చేతివాటం చూపె కిలాడి లేడీలు అరెస్ట్ 3.60లక్షల చోరీ సొత్తు స్వాధీనం - డిఎస్పీ స్రవంతీరాయ్

**(వి న్యూస్ తెనాలి):** అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతానికి చెందిన చేతివాటం చూపే కిలాడి లేడీ లను అదుపులోకి తీసుకుని వారి నుండి మూడు లక్షల పదివేల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెనాలి డిఎస్పి స్రవంతిరాయ్ పేర్కొన్నారు.శుక్రవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీకి సంబంధించిన వివరాలను డి.ఎస్.పి మీడియాకు వివరించారు.కొల్లిపర మండలం కొత్త బొమ్మ వారి పాలెం గ్రామానికి చెందిన ఆరమండ లత అనే మహిళ తనకు చెందిన రెండు , నల్లపూసల బంగారు గొలుసులు ,కొన్ని బంగారు ముక్కలు ,లక్ష యాభై వేల రూపాయల నగదు హ్యాండ్ బ్యాగ్ లో వేసుకుని తెనాలి వచ్చారు .మార్కెట్ సెంటర్ లోని తనకు తెలిసిన వారి షాపుకు వెళ్లే క్రమంలో ఇద్దరు మహిళలు ఒక యువకుడు ఆమెను మాటల్లో పెట్టి అత్యంత చాకచక్యంగా , తమ చేతివాటం చూపించి ఆమె వద్ద ఉన్న బ్యాగులోని బంగారు ఆభరణాలు నగదు చోరీ చేశారు.బ్యాగులో నగదు నగలు కనబడకపోవడంతో లత అదే రోజున టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఎట్టకేలకు వారిని శుక్రవారం ఉదయం ఆర్టీసీ డిపో అవుట్గేట్ ఎదుట అదుపులోకి తీసుకుని చోరీ సొత్తురెండు బంగారు నల్లపూసలగొలుసులు,మూడు బంగారుముక్కలు,లక్షా పదివేలునగదు స్వాధీనం చేసుకున్నారు .అత్యంత చాకచక్యంతో చోరీకి పాల్పడిన ఉన్నాక్షి అనంతమ్మ ,రేకందిరి తిరుపతమ్మ, రేకందరి శ్రీను లు, అనంతపురం జిల్లా ,తాడిపత్రి మండలం గుత్తి ప్రాంతానికి చెందినవారుగా గుర్తించారు. వీరి వద్ద నుండి బంగారు ఆభరణాలతో పాటుగా ,లక్ష పదివేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి స్రవంతి రాయ్ మీడియాకు తెలిపారు. చోరీ కేసును ఛేదించిన సీఐ వెంకట్రావు ఎస్సై శివరామయ్య పోలీసులు నరసింహారావు సాంబశివరావు లను డి.ఎస్.పి అభినందించారు.



# ప్రముఖ సినీ నటుడు కైకాల సత్యనారాయణ మృతికి లంకిశెట్టి బాలాజీ సంతాపం

**(వి న్యూస్ మచిలీపట్నం):** మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రముఖ సినీ నటుడు కైకాల సత్యనారాయణ మృతి పట్ల కృష్ణా జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ సంతాపం తెలియజేశారు. శుక్రవారం మచిలీపట్నంలో మాట్లాడుతూ 60 సంవత్సరాల సినీ జీవితంలో 777 సినిమాల్లో నటించి, సినీ చరిత్రలో తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్న కైకాల మరణం తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటు అని బాలాజీ అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేదని బాలాజీ అన్నారు తన విభిన్నమైన కంఠంతో విభిన్న పాత్రలతో తెలుగు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న కైకాల మరణం భర్తీ చేయలేని స్థానం అని బాలాజీ అన్నారు. కైకాల సత్యనారాయణకు కృష్ణా జిల్లా జనసేన పార్టీ తరఫున ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు బాలాజీ ప్రకటనలో తెలియజేశారు.

# సినీనటుడు సత్యనారాయణ మృతికి 'మా - ఏపి ' సంతాపం.



**(వి న్యూస్ తెనాలి):** నవరసాలను సమర్థవంతంగా పోషించిన ఏకైక నటుడు కైకాల సత్యనారాయణ మాత్రమే అని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్, వ్యవస్థాపకుడు,దర్శకుడు దిలీప్ రాజా పేర్కొన్నారు.స్థానిక మా - ఏపి కార్యాలయంలో శుక్రవారం నటుడు సత్యనారాయణ సంతాప సభ జరిగింది.సత్యన్నారాయణ లాంటి నటులు కోట శ్రీనివాసరావు మినహా వేరెవ్వరూ ప్రస్తుతం లేరని దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎందరో సినిమా పెద్దలను శాశ్వితంగా దూరం చేసిన 2022 సంవత్సరం సినీ కుటుంబాలకు కీడు మిగిల్చింది అని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలోనే కృష్ణ,కృష్ణం రాజు,కైకాల సత్యనారాయణ,ఘట్టమనేని రమేష్,మహేష్ తల్లి ఇందిరదేవి,బాలయ్య,నందమూరి ఉమామహేశ్వరి,మహర్షి సినిమాలో తాత గురుస్వామి,డిఎంకె మురళీ( టాలీవుడ్ నటుడు,జర్నలిస్ట్) యూట్యూబర్ గాయత్రి లు మరణించినట్లు అయన తెలిపారు.సత్యన్నారాయణ కుటుంబ సభ్యులకు మా ఏపి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు దిలీప్ రాజా చెప్పారు.సంతాప సభలో నటులు మిలటరీ ప్రసాద్,భాను ప్రసాద్,మా ఏపి సభ్యులు పాల్గొన్నారు.సత్యన్నారాయణ మృతి సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న బాబూజీ సినిమా షూటింగ్ ను శుక్రవారం నిలిపివేస్తున్నట్లు వివరించారు.

# రేమల్లె ఉన్నత పాఠశాలకు మొక్కలను అందించిన మహేంద్ర సోలార్ కంపెనీ



**(వి న్యూస్ హనుమాన్ జంక్షన్):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా మహేంద్ర సోలార్ కంపెనీ బాపులపాడు మండలం రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మొక్కలను అందించారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు డి ఝాన్సీరాణికి కంపెనీ ప్రతినిధి గోవింద్ సింగ్ , సిబ్బంది పాఠశాల విద్యార్థులకు ప్రథమ చికిత్స కిట్లను, మొక్కలను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలు అవుతాయని విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల దశ నుంచి మొక్కలను పెంచడం అలవాటు చేసుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం మొక్కలను పాఠశాల ఆవరణలో నాటించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా పర్యావరణ కార్యదర్శి దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ భావితరాలకు ప్రకృతి వనరుల అందాలంటే ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజు మొక్కను నాటి పెరిగే వరకు సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రవి కిషోర్, వీ. రవిబాబు, జె. పద్మ, వి. వెంకటేశ్వర దేవి, ఎన్. సువర్చలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో ఘనంగా ఏ.ఐ.ఎం.ఈ.డి బహుమతి వేడుకలు






**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని వివేకానంద పాఠశాలలో ఘనంగా అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఎడ్యుకేషన్ విజయవాడ వారి బహుమతి ప్రధానోత్సవ వేడుకలు నిర్వహించి ప్రతిభా పరీక్షలో గెలుపొందిన విజేతలకు మొమెంటో, సర్టిఫికెట్తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా ఏఐఎంఈడి లైఫ్ టైం ప్రెసిడెంట్ భవనారి సత్యనారాయణ, రిటైర్డ్ గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్తా రెడ్డి, గౌరవఅతిథిగా విట్ కాలేజీ నరసరావుపేట ప్రిన్సిపల్ రాఘవ హాజరైనారు. ఈ సంధ్బంగా భవనారి సత్యనారాయణ మాట్లాడుతూ వివేకానంద పాఠశాలలో పిల్లలు చక్కని ప్రతిభ ను కనపరిచినారు . ప్రతిభా పరీక్షకి చక్కగా ప్రిపేర్ చేసి రామకృష్ణ మాస్టర్ పరీక్ష రాయించిన మూలంగా దాదాపు 15 మంది పిల్లలు జిల్లా, మండల స్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారు .ఇది సంస్థకి తల్లిదండ్రులకి, పట్టణానికి కూడా అందరికీ గర్వకారణం అని వారు కొనియాడారు.

# ఆర్బీకేలు, మిల్లులు తనిఖీలు ముమ్మరం చేయాలి

## - ధాన్యం కొనుగోలులో ఫిర్యాదులు రాకుండా చూడాలి

## - అధికారులను ఆదేశించిన కలెక్టర్



**(వి న్యూస్ మచిలీపట్నం):** జిల్లాలో ధాన్యం కొనుగోలులో రైతుల సమస్యలపై దృష్టి సారించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో సమస్యలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో శుక్రవారం కలెక్టర్ బంగ్లాలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున, ఆర్బీకేలు, మిల్లులు తనిఖీలు ఎక్కువగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గుర్తించిన లోపాలు ఎప్పటికప్పుడు సరిచేసుకుంటూ రైతుల నుండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆర్ బీకేలో విశ్లేషించిన తేమ శాతం ఫైనల్ అని, రైతులు మిల్లుల వద్దకు వెళ్లవలసిన అవసరం లేదని పునరుద్ఘాటించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనల పట్ల రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జాయింట్ కలెక్టర్ డా.అపరాజిత సింగ్, డి ఎస్ ఓ పార్వతి, డిఎం సివిల్ సప్లయ్స్ శ్రీధర్, జిల్లా రవాణా అధికారి సీతాపతి రావు, డి సి ఓ పి.వి.ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## V స్మార్ట్ యాడ్స్

**Insurance**

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**LOANS**

HOME LOANS BUSINESS LOANS... PLEASE CONTACT: 9399936609

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
------------
సంప్రదించండి 9848667347

**LOANS**

పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, అగ్రికల్చర్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ అన్ని రకాలలోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. వడ్డీ 50 పైసలు. 1 లక్ష నుంచి 50లక్షల వరకు ఇవ్వబడును. కావల్సిన వారు సంప్రదించండి: 7095129660

**మస్కిటో డోర్స్&విండోస్**

చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

**తక్కువధరకే ప్రకటనలు**

ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**LOANS**

BUSINESS LOANS MORTIGAGE LOANS CONTACT: 9491624334

**అమ్మబడును**

మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్షిప్లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం








**వంట మనిషి కావలెను**

మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205









# ప్రభుత్వం తక్షణమే తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కొని, సకాలంలో రైతులకు డబ్బులు ఇవ్వాలి...



**(వి న్యూస్,మచిలీపట్నం):** రైతుల గోడు పట్టించుకోకపోతే త్వరలో కలెక్టరేట్ ముట్టడి... తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ డిమాండ్... జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ శుక్రవారం సుల్తానగరం, ఎస్ఎన్ గొల్లపాలెం తదితర గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలించి, కత్తిపూడి, ఒంగోలు హైవే రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించి, రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ... కత్తిపూడి, ఒంగోలు హైవే రోడ్డుపై కొన్ని వేల ఎకరాల లోని వరి పంట గత 20 రోజులుగా రోడ్డుపై రైతులు ఆరబెట్టిన ప్రభుత్వం నిబంధనల పేరుతో ధాన్యం కొనే పరిస్థితి కనబడకపోవడం వల్ల రైతులు ఎంతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఆన్లైన్ లేకుండా కొనుగోలు చేయాలని రైతుల తరఫున డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఆర్ బి కే ల వద్దకు రైతులు వెళ్తుంటే సంచులు కూడా ఇవ్వడం లేదని రైతుల తమ దృష్టికి తెచ్చారని, దీనిపై అధికారులు వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున పోరాటం చేస్తాము అన్నారు. ఆర్.బి.కెలలో నిబంధనలు సడలించి రైతుల వద్ద వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు. తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వరి, పత్తి, మిరప, ఇతర వాణిజ్య పంటలు ఘోరంగా దెబ్బతిని రైతులంతా దిక్కుతోచక విలపిస్తుంటే, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి మాత్రం రైతుల గోడు ఎంత మాత్రం పట్టకుండా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.హౌమాండౌస్ తుఫాను దాటికి రాష్ట్ర రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిలితే, నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా, వ్యవసాయం అంటే ఏమిటో తెలియని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉండటం దురదృష్టకరమని, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు వ్యవసాయానికి పట్టిన పెద్ద దరిద్రం అన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులు సంతోషంగా ఉంటే, రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం 2వ స్థానంలో ఎందుకు ఉంది అన్నారు. ధాన్యం రైతులు రాష్ట్రంలో ఎన్ని వేల కోట్లు నష్టపోతున్నారో ప్రభుత్వానికి తెలుసా? 2020-21 లో ఖరీఫ్,రబీ సీజన్లు కలిపి 84 లక్షల టన్నుల ధాన్యం సేకరించిన ప్రభుత్వం, 2021-22 లో 66 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. దానికి తోడు తరుగు పేరుతో అదనంగా రైతుల్ని దోపిడీ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 2020-21 లో కోటి 41 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే, 2021-22 లక్ష 19 వేల టన్నులు సేకరించింది. రెండు సంవత్సరాల లో మన రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రం అందంగా 60 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించింది. తరుగు పేరుతో రైతుల్ని వైసీపీ ప్రభుత్వంలా తెలంగాణ ప్రభుత్వం దోచుకోలేదు. ధాన్యం కొన్న వెంటనే మూడు రోజులకే రైతుల అకౌంట్లో తెలంగాణ ప్రభుత్వం డబ్బులు వేస్తోంది. పక్కనున్న తెలుగు రాష్ట్రం తెలంగాణతో పోలిస్తే మన రాష్ట్ర ప్రభుత్వం రైతులకుచేస్తున్నది శూన్యం అన్నారు. ప్రతి రైతుకి 7000 ఇస్తున్నామని గొప్పలు చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో ఎందుకు ఇంత వెనకబడింది? నెలలు గడుస్తున్న ధాన్యం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ధాన్యం రైతులకు వారంలోనే డబ్బులు చెల్లించాము. మద్దతు ధర విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు వెనక్కి తగ్గలేదు, ఈ వైసీపీ ప్రభుత్వంలో ఎకరా వరి సాగుకి అదనంగా 12 వేల రూపాయల నుంచి 13 వేల రూపాయల పెట్టుబడి పెరిగింది, వరి రైతు ఆదాయం మాత్రం దారుణంగా తగ్గింది అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో రైతులకు కన్నీరే మిగిలింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ నాయకుడు, లంకే శేషగిరి, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి,చంద్ర వెంకటేశ్వరరావు, వీరంకి ముని, చిట్టి బొమ్మ వనరాజు, వేముల శివాజీ, రాయన శివ, రాజులపాటి నాగేశ్వరరావు, లంకే హరికృష్ణ, మన్నేం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిధిలో భారీగా అక్రమ రేషన్ బియ్యం 700 క్వింటాలు..స్వాధీనం : కలెక్టర్ సేతు మాధవన్...



**(వి న్యూస్ మార్కాపురం):** మార్కాపురం పట్టణ పరిధిలోని ఎస్టేట్ పలకల ఫ్యాక్టరీలలోని అధికార పార్టీ నాయకునికి సంబంధించిన ఫ్యాక్టరీ నందు అక్రమంగా లోడింగ్ జరుగుతున్న 700 రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సబ్ కలెక్టర్ అని తెలిపారు. టర్బో లారీ, అశోక్ లేలాండ్ వాహనం, ఆరు టూ వీలర్ వాహనాలు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న అధికారులు. 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సబ్ కలెక్టర్... పోలీస్ స్టేషన్ కు తరలించారు అని అన్నారు. సుమారు 700 పై చిలుకు బస్తాలను స్వాధీనం చేసుకొని రెవిన్యూ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపిన సబ్ కలెక్టర్. ఈ అక్రమ రేషన్ దందా ఎవరి ఆధ్వర్యంలో జరుగుతుందో పూర్తి విచారణ చేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు.హౌఈ అక్రమ రేషన్ తందా కొన్ని నెలలుగా సాగుతున్నట్లు దీని వెనుక ఎవరున్నారనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపిన సబ్ కలెక్టర్. దీని పూర్తి విచారణ చేసి ఎంతటి వారు ఉన్న ఖచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపిన సబ్ కలెక్టర్.గత కొంతకాలంగా ఇంత పెద్ద భారీ మొత్తం అక్రమ రేషన్ మాఫియా మార్కాపురం పరిధిలో పట్టుబడడంతో ఒక్కసారిగా విస్తుపోయిన ప్రజానీకం. ఈ అక్రమ రేషన్ గత కొన్ని సంవత్సరాలుగా అధికార పార్టీ నాయకుల అండదండలతో జరుగుతున్నట్లు సమాచారం. అక్రమ రేషన్ నిర్వహిస్తున్న వెనుక ఉన్నటువంటి వ్యక్తులపై..పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని తెలిపిన సబ్ కలెక్టర్. ఈ అక్రమ రేషన్ తనిఖీలు సబ్ కలెక్టర్ తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్, రమణయ్య, రేషన్ గోడౌన్ డిటి, వీఆర్వో బడే సాహెబ్, మార్కాపురం టూ టౌన్, ఎస్.ఐ. సువర్ణ.. ఎస్.బి, కానిస్టేబుల్, బి.యన్.రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధిలో కాదు అప్పుల్లో ముందుంది

## - గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

## - కొనసాగుతున్న "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"



**(వి న్యూస్ గుడివాడ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి లో కాకుండా అప్పుల్లో ముందుందని తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని 22వ వార్డు కార్మికనగర్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావి ఇంటింటికీ వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రావి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. ఇదిలా ఉండగా గురువారం రాత్రి స్థానిక 1వ వార్డులో నిర్వహించిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమానికి ప్రజలు అనూహ్యంగా స్పందించారు. వార్డు ప్రజలనుద్దేశించి రావి మాట్లాడుతూ కొడాలి నాని మంత్రిగా ఉన్నపుడు సన్నబియ్యం ఇస్తానని ఇవ్వలేదని, ఈ నెల 21న ఇళ్ళు ఇస్తానని చెప్పి గాల్లో చూపించాడన్నారు. గుడివాడ నియోజకవర్గంలో పెద్దఎత్తున ఇసుక, మట్టి మాఫియాలు జరిగాయన్నారు. గుడివాడ ప్రజలు ఏది చెబితే అది నమ్ముతారనే భ్రమలో ఎమ్మెల్యే కొడాలి నాని ఉన్నారన్నారు. బూతులు తిట్టినా పట్టించుకోరని అనుకోవడం కొడాలి నాని అవివేకమన్నారు. డబ్బు ఖర్చు పెట్టి గెలుద్దామనే ధీమాలో ఉన్న కొడాలి నానికి గుడివాడ ప్రజలు త్వరలోనే బొమ్మ చూపిస్తారని రావి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి, యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమామహేశ్వరరావు, కంచర్ల సుధాకర్, అల్లాడ శ్రీను, వాసే మురళి, పెద్దు వీరభద్రరావు, సుంకర గాంధీ, సయ్యద్ జబీన్, దాసి శ్యామ్, గొరిపర్తి ప్రసాద్, కుందేటి ప్రసాద్, మస్తాన్, బిస్మిల్లా, నాగూర్ బాజీ, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కైకాల మృతి చిత్ర పరిశ్రమకు తీరని లోటు



**(వి న్యూస్ బంటిమిల్లి):** ఎన్టీఆర్ అభిమాని మరియు మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రముఖ సినీ నటుడు కైకాల సత్యనారాయణ మృతి పట్ల అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న సంతాపం తెలియజేశారు. గూడూరు మండలం ఆకులమన్నాడు వద్ద ఆయనకు నివాళులు సమర్పించి తదుపరి మాట్లాడుతూ 60 సంవత్సరాల సినీ జీవితంలో 777 సినిమాల్లో నటించి, సినీ చరిత్రలో తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్న కైకాల మరణం తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటు అని బొల్లా అన్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేదని బొల్లా వెంకన్న అన్నారు తన విభిన్నమైన కంఠంతో విభిన్న పాత్రలతో తెలుగు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న కైకాల మరణం భర్తీ చేయలేని స్థానం అని బొల్లా అన్నారు. కైకాల సత్యనారాయణకు కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ తరఫున ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు బొల్లా వెంకన్న ప్రకటనలో తెలియజేశారు.

# జాప్యం లేకుండా నీరు చెట్టు పెండింగ్ బిల్లులు వెంటనే రైతుల ఖాతాలకు జమ చేయాలి

## - సన్న చిన్న కారు రైతులను అప్పుల ఊబి నుండి కాపాడాలి

## - సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు



**(వి న్యూస్ విజయవాడ):** ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల్లో గత ప్రభుత్వ హాయాములో నీరు చెట్టు పథకం కింద సన్న చిన్న కారు రైతులు చేసిన పనులకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పెండింగ్ బిల్లులు చెల్లించమని వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా బిల్లులు చెల్లించాలని గౌరవ హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో బాధిత రైతులు, పనులు చేసిన వారు కోర్టు ధికారణ కేసులు దాఖలు చేయగా వాటికి సంబంధించి చివరగా ఈనెల 16వ తేదీన 101 దిక్కార కేసులకు సంబంధించి రూ.21.37 కోట్లు చెల్లించమని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జీ.వో నెంబర్.4245 ద్వారా బడ్జెట్ రిలీజ్ చేయగా దీనిపై స్పందిస్తూ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఈరోజు విజయవాడలోని సమాఖ్య కార్యాలయం నుంచి పూర్తి వివరాలతో పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సి.ఎఫ్.ఎం.ఎస్ లో టోకెన్ పడిన రూ.1277 కోట్లు నీరు చెట్టు పెండింగ్ బిల్లులకు సంబంధించి 6210 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించగా ఆరువారాల్లో నగదు చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా అమలు చేయకపోవడంతో ఇప్పటివరకు 3,000 మంది బాదిత రైతులు దిక్కర పిటిషన్లు వేశారని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2022 నుంచి డిసెంబర్ 2022 వరకు 7 జీ.వో లు ద్వారా రూ.451 కోట్లు విడుదల చేసి రైతుల ఖాతాల్లో రూ.375 కోట్లు మాత్రమే జమ చేసింది అని తెలిపారు. నీరు చెట్టు పనులు చేసిన రైతులు డబ్బున్న బడా కాంట్రాక్టర్లు కాదని కేవలం గ్రామాల అభివృద్ధి కోసం పనిచేసిన అభివృద్ధిఖాముఖులని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గతంలో నరేగా నిధులు విడుదల చేసిన విధముగా సి.ఎఫ్.ఎం.ఎస్ లో టోకెన్ పడిన మొత్తం రూ. 1277 కోట్లలో మిగిలిన రూ.826 కోట్ల నిధులు వెంటనే విడుదల చేసి సన్న చిన్న కారు రైతులను అప్పుల ఊబి నుంచి కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బహిరంగ సభ, ర్యాలీ




**(వి న్యూస్ రాయచోటి):** అన్నమయ్య జిల్లా సిఐటియు ప్రథమ మహాసభ 23వ తేదీ గురువారం జిల్లా కేంద్రం రాయచోటి మార్కెట్ యార్డ్ నుండి, జూనియర్ కాలేజ్ వరకు భారీ ర్యాలీ బహిరంగ సభ జరిగింది, ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, బాల కాశి , సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ చంద్రశేఖర్, కన్వీనర్ ఏ రామాంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు సి. రవికుమార్, ఎన్ శంకరమ్మ, వీఆర్ఏ జిల్లా కో కన్వీనర్ భోగేశ్వరయ్య, విద్యుత్ కార్మిక సంఘ నాయకులు, శ్రీహరి, సుబ్రమణ్యం రాజు, కనుపర్తి కిరణ్ కుమార్, ఏవి రమణ, ఏపీఎండిసి నాయకులు, నారదాసు సుబ్బరాయుడు, అంకయ్య బాబు, వెంకటేష్, త్రివేణి కంపెనీ కార్మిక నాయకులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, కోడూరు సిఐటియు నాయకులు జై చంద్ర,, చిట్వేలు సిఐటియు నాయకులు, వై సుజాతమ్మ , ఆటో యూనియన్ నాయకులు నాని, పెనగలూరు నాయకులు మద్దెల ప్రసాద్, ఓబులవారిపల్లె సిఐటియు నాయకులు, రాధా కుమారి, వెంకటరమణ, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు రమాదేవి ,ఆనిమేటర్ల సంఘం, జిల్లా నాయకులు రెడ్డప్ప, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అన్ని మండలాలు ప్రాంతాల నుండి, భారీ సంఖ్యలో వేలాది మందితో ర్యాలీ జరిగింది. మరో ర్యాలీ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి కాలేజీ గ్రౌండ్ కి జరిగిన ర్యాలీ ఈ ర్యాలీలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు అమ్మ, సిపిఎం పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి, పి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హరి శర్మ, అంగన్వాడి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి, ఆశ వర్కర్స్ యూనియన్ మెహర్ ఉన్నిసా, వీఆర్ఏ సంఘం జిల్లా కన్వీనర్ అల్లా బకాస్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పంది కాళ్ళ మనీ, జయరాం బిల్డింగ్ వర్కర్స్ నాయకులు కేశవులు, లింగాల యానాదయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహులు రమణ, తదితరులు పాల్గొన్నారు, వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరిగినది. రాష్ట్ర నాయకులు ఉపన్యాసించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు., రైల్వే కోడూరు, రాజంపేట, రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, ప్రాంతాల నుండి అన్ని మండలాల నుండి అన్ని అన్ని సంఘాలు నుండి వేలాది మంది పాల్గొని ఉత్సాహాన్ని ఇచ్చాయి.

# కొడాలిలో జూదారుల పై ఎస్ఐ శ్రీనివాసు మెరుపు దాడి

## - నలుగురు అరెస్టు, రూ.2010ల నగదు స్వాధీనం



**(వి న్యూస్ ఘంటసాల):** జూదాలు ఆడేవారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు హెచ్చరించారు. ఘంటసాల మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘంటసాల కొడాలి గ్రామంలో జూదం ఆడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన విశ్వసనీయ సమాచారం తో పోలీసు సిబ్బందితో కలిసి ఎస్ఐ శుక్రవారం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రూ. 2010ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసు తెలిపారు. స్టేషన్ పరిధిలో పేకాట, జూదం, కోడి పందాలు, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279